
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట




ఆదివారం 31 మార్చ్ 2024


## నిబంధనల మేరకు ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రణ చేపట్టాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.




వివరాలు 5లో


త్రాగునీరు అందించడానికి ప్రత్యామ్నాయ

## ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ స్థానిక సంస్థలు





వివరాలు 8లో


## కేంద్రంలో మళ్లీ బీజేపీ దే అధికారం

- భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించండి
- బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం


జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్




వివరాలు 3లో


# అత్యవసర సేవలు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి... పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలి..!

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు, పోలింగ్ రోజు అత్యవసర సేవలు ,విధులు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పన పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి , అదనపు మాధురి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, వీరి కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద తప్పనిసరిగా ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు.పోలింగ్ రోజున జిల్లాలో ఎన్నికలు విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది పేరు,ఎంప్లాయి కోడ్, హోదా, మొబైల్ నెంబర్, ఓటరు వివరాలు, అసెంబ్లీ సెగ్మెంట్ వివరం, ఓటరు జాబితాలో పార్ట్ -సీరియల్ నెంబర్, ఓటరు గుర్తింపు కార్డు నెంబర్ మొదలగు వివరాలు రూపొందించాలని, పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతుల నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు.

ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ లో ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు వినియోగించుకోవాలో అనే అంశం ఎస్.ఎం.ఎస్ ద్వారా పంపడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసిందని అన్నారు.


వివరాలు 2లో


# ఎన్నికల విధులను... నిర్లక్ష్యం చేయరాదు..!

### అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ అసెంబ్లీ నియోజకవర్గ వర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (దుబ్బాక ఎఆర్వో) గరిమా అగ్రవాల్ హజరయ్యారు. జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ అయోధ్య రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..... ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం మీకు అందజేయబడిన పిపిటి - హాండ్ బుక్ నీ పూర్తిగా చదివి అర్థం చేసుకోని బుక్ ని ఎల్లప్పుడూ దగ్గర ఉంచుకోవాలనీ సూచించారు.ఈవీఎం మిషన్లలో బాలెట్ యూనిట్, వివి ప్యాడ్, కంట్రోల్ యునిట్ అనుసందాన ప్రక్రియ మరియు పోలింగ్ డే రోజు మాక్ పోల్ ప్రక్రియ ముఖ్యంగా పలు పత్రాలు నింపే విధానం గూర్చి క్షుణ్ణంగా తెలుసుకోవాలనీ అన్నారు. చాలా మంది అధికారులు ఇదివరకు ఎలక్షన్ విధులు చేశాం అని నిర్లక్ష్యం వహించవద్దని ప్రతి సారి ఈసీఐ కొత్త కొత్త మార్గదర్శకాలు రుపోందిస్తుందని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులకు ట్రైనింగ్ క్షుణ్ణంగా అందివ్వాలన్నారు. ఎలాంటి సందేహాలు ఎదురైనా బుక్ లో నోట్ చెసూకుని పై అధికారులకు తెలిపి నివృత్తి చేసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిపిఓ దేవకీ దేవి తదితరులు పాల్గొన్నారు.

**అత్యవసర సేవలు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి...**

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలి..!

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్**

*మొదటిపేజీ తరువాయి...*

ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు. ఏప్రిల్ 29 నాటికి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు సమర్పించాల్సి ఉంటుందని, ఫారం 7ఏ ను సీ.ఈ.ఓ కార్యాలయం ధ్రువీకరించిన తర్వాత ఏప్రిల్ 30 నుంచి మే 1, 2024 వరకు రిటర్న్ అధికారి స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ లను ప్రింట్ చేయాలని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3న, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బందికి సైతం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన రవాణా సేవలు ,మీడియా, విద్యుత్, బిఎస్ఎన్ఎల్ పోస్టల్ టెలిగ్రామ్ ఆర్టీసీ అగ్నిమాపక సేవలు ట్రాఫిక్ పోలీస్, మొదలగు అత్యవసర శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు ఫారం 12డి సమర్పించాలని, సదరు దరఖాస్తులను పరిశీలించి రిటర్నింగ్ అధికారి ఏప్రిల్ 24 నాడు ఆమోదించిన దరఖాస్తులకు ఎస్ఎంఎస్ ద్వారా ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం పై సమాచారం అందిస్తారని, మే 3 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద వారి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. 85 సంవత్సరాల పైబడి పూర్తిగా నడవ లేని సీనియర్ సిటిజెన్లకు,నడవ లేని దివ్యాంగులకు, కోవిడ్ పేషెంట్లుకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిందని, ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునేవారు ఏప్రిల్ 23 లోపు ఫారం 12 డి సమర్పించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని, ఏ.ఆర్.ఓ లు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించడం జరుగుతుందని అన్నారు.

మే 3 నుంచి మే 6 వరకు మొదటి దశ , మే 8న రెండవ దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని, ఇంటి వద్ద పోలింగ్ వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పద్మజరాణి, ఎన్నికల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లోకసభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని పార్టీల నాయకులు సహకరించాలి

- ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పకుండ పాటించాలి
- సభలు, సమావేశాల నిర్వహణ కు 48 గంటల ముందు అనుమతులు తీసుకోవాలి.
- ఓటర్లను ప్రలోభాపెట్టే విషయాలు ప్రజల దృష్టికి వస్తే సి-విజిల్ యాప్ లో ఫొటోస్, వీడియోలు పెట్టండి
- వంద శాతం ఓటు నమోదు స్వీప్ కార్యక్రమాలు.
- జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ క్రాంతి వల్లూరు






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; లోక్ సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని పార్టీల రాజకీయ నాయకులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ క్రాంతి వల్లూరు క్రాంతి వల్లూరు అన్నారు.శనివారం కలెక్టర్ ఛాంబర్ లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 16న ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిందని ఏప్రిల్ 18 న నోటిఫికేషన్,25న నామినేషన్స్ స్వీకరణకు చివరి తేదని,26న నామినేషన్ల స్క్రూటీని,29 న నామినేషన్ల ఉపసంహరణ, మే 13 న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం లోని 7,అసెంబ్లీ నియోజకవర్గాలలో ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 24ఠ7 మూడు షిఫ్ట్ లలో ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, ఎక్స్పెండిచర్ టీమ్స్ పనిచేస్తాయని అన్నారు. నగదు రవాణా, అక్రమ మద్యం అరికట్టేందుకు ఆర్టిఏ, ఇన్కమ్ టాక్స్, ఎక్సైజ్, ఈడి, జీఎస్టీ, కస్టమ్స్, నారో ట్రిక్స్ మరియు పోలీస్ అధికారులను ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్స్ వద్దా నియమించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలకు సింగిల్ విండో సిస్టం సువిధ యాప్ ద్వారా అనుమతులు అందిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమాలి అమలులోకి వచ్చినందున మతం, కులం, ప్రాంతం పై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం తప్పుడు ప్రచారం చేయడం పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అడ్వర్టైజ్మెంట్ లు ప్రకటనల కోసం 48 గంటల ముందు ఎం సి ఎం సి దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలలో అక్రమాలు జరిగితే 1950 నెంబర్ ద్వారా, సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఎన్నికల ప్రవర్తనానియామావళిని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.జిల్లాలో స్వీప్ కార్యాచరణ పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఓటు హక్కు పై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం , ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తెచ్చేలా కార్యక్రమాలు రూపొందించామని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు అవచ్చేనెలా 15 వరకు ఓటరుగా నమోదుచేసుకలోవచ్చని తెలిపారు . యువత వంద శాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ ద్వారా 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు చేయాలనీ, డబ్బు, మద్యం, బహుమతుల ఎన్నికల వేళ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా అభ్యర్థులను ఎన్నుకున్నట్లైతే తిరిగి వారి నుండి మనం మంచిని ఆశించవచ్చన్న విషయాన్ని యువ ఓటర్లకు తెలియజేయడం కనీస భాద్యత అని అన్నారు. సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయడం ద్వారా వంద నిమిషాలలో ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా కూడా ఓటు హక్కు పై అవగాహన కల్పించే విధంగా ప్రసారాలు చేయవచ్చన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేశామని అన్నారు , స్వచ్ఛత, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందేలా చూడాలన్నారు. హై స్కూల్, కళాశాలల్లో సంకల్ప పత్రాలు పంపిణి చేయాలని, అట్టి పత్రల పై తల్లిదండ్రుల సంతకాలు సేకరించాలని ఆమె అన్నారు.. ప్రతి నియోజక పరిధిలో స్వీప్ ప్రోగ్రాం కోసం బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం ఎక్కువగా ఉంటుందని, పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి కూడలి వద్ద ఓటు హక్కు గురించి ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఓటు హక్కు దేశంలోని ప్రతి ఒక్కరికి సమానమని అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , ( రెవిన్యూ ), ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఆంటోనీ , ఐ ఎన్ సి పార్టీ కి చెందిన బాషా , సిపిఎం పార్టీ కి కృష్ణ ఏఐఎంఐఎం సాజిద్ ఇర్ఫాన్ వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బండ్ల ఊరేగింపు

**అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రజా ప్రతినిధులు**

**అమ్మవారి ఆలయ పరిసరం పూర్తిగా అమ్మవారి నామస్మరణలతో మారు మ్రోగింది**





కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, మెదక్ జిల్లాలోని అతిపెద్ద రెండవ జాతరగా పేరుగాంచిన శ్రీ తునికి నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు శనివారం నాడు బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఈ జాతర ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పటు ఆయా జంట నగరాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరు కాగా ఆలయ ప్రధాన అర్చకులు శివప్ప రాజేష్ లు ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమార్చన పంచామృతం తో అభిషేకం , ప్రత్యేక అలంకరణ నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు తీర్థప్రాదాలను ప్రసాదించారు అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు తమ తమ గుడారాల వద్ద అందంగా అలంకరించిన బోనాలను నెత్తిన ఎత్తుకొని డప్పు వాయిద్యాలు శివ సతుల పూనకాల మధ్య ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించుకుని తమ తమ మొక్కులను తీర్చుకున్నారు కాగా ఈ జాతర ఉత్సవాల్లో వేసవికాలం ను దృష్టిలో ఉంచుకొని భక్తులకు తాగునీటి ఎద్దడి లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తూ భక్తులకు నీడనిచ్చేందుకు షామియానాలు ఆలయ అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. జాతర ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు

# అమ్మ వారి ఆశీస్సులతో ప్రజంత సుఖశాంతులతో ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**





కౌడిపల్లి సూర్య మేజర్ న్యూస్,, అమ్మవారి కరుణాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలతో పాటు జిల్లా ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు శనివారం నాడు తునికి నల్ల పోచమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కలిగించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు అమ్మవారి దయతో మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా గెలిపించి పార్లమెంట్ పంపిస్తే అమ్మవారి ఆలయ అభివృద్ధితో పాటు మెదక్ ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీని పట్టుకున్న పోలీసులు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లారీలో ఎలాంటి వే బిల్, ప్రభుత్వ అనుమతి లేకుండా భూపాలపల్లి నుండి హైదరాబాద్ వెళ్ళుచుండగా మార్గమధ్యన 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ ధర్మకాంట వద్ద లారీ నంబర్ టి ఎస్ 19 టి ఏ చి 7500 ఉన్నదని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, త్రీ టౌన్ పోలీసులు వెళ్లి శనివారం రోజున లారీని పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445, 8712667446, 8712667447, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన




వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# సహజ ఎరువులపై రైతులకు అవగాహన



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని వల్లంపట్ల గ్రామంలో దేశ్ పాండే ఫౌండేషన్ సంస్థ వారు శనివారం రైతులకు సహజ ఎరువులు, నేలలో జీవ ఎరువులు లాంటి సహజ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ్ పాండే సంస్థ కోఆర్డినేటర్ సాగర్, స్వాతి మాట్లాడుతూ నేలలో జీవన ఎరువులు సహజ ఎరువులు వాడుకోవాలని సూచించారు. దానితోపాటు జీవ శిలీంద్ర నాశిని ట్రైకోడెర్మా వీరిడి , పి ఎస్ బి లాంటి జీవన ఎరువులు రైతులు వాడాలని రైతులకు అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులు తగ్గించుకోవాలని అధిక గాడత పురుగు మందుల వల్ల కలిగే నష్టాలను దృష్టిలో పెట్టుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాన్ని అర్జించే విధంగా రైతుల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి రైతు నేల పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో దేశ్ పాండే సంస్థలో ఉత్తమ రైతులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేశ్ పాండే కోఆర్డినేటర్లు స్వాతి, రాకేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతే సొసైటీ లక్ష్యం : పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజి రెడ్డి

మద్దూర్/మేజర్ న్యూస్ : రైతుల అభ్యున్నతే లక్ష్యంగా రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) పనిచేస్తుందని సంఘం వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి అన్నారు. శనివారం రేబర్తి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) గోడౌన్ లో సంఘం వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి అధ్యక్షతనగా మహాజన సభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. దీనితోపాటు రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను అందిస్తున్నట్లు ఒక కోటి 20 లక్షల రూపాయల బంగారు ఆభరణాల రుణాలు సంఘం సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. సంఘం బలోపేతానికి ప్రతి రైతు సహకరించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపనిబంధన బైలాను ఆమోదం తోపాటు పాత బకాయిల వసూలు కు చట్టపరమైన చర్యలు గైకొనుటకు మహాజన సభ తీర్మానించడం జరిగింది. అంతమందు గ్రామానికి చెందిన పలు రైతులు తమ సమస్యలను సభ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా



రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సొసైటీ పాలకవర్గం చూసుకుంటుందని వైస్ చైర్మన్ పాలకవర్గం సూచించారు. ఈ సమావేశంలో సంఘం సీఈవో బోయిని శ్రీధర్, కర్రెడ్ల శ్రీధర్ రెడ్డి, నల్లసాని మోహన్ రెడ్డి, కొండ అంజయ్య, భూక్య జగన్, మేక మల్లేశం, నా రోజు శ్రీనివాస్, దేవనూరి దేవదాసు, సిబ్బంది వజ్జల ఉపేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సాయం

కొండపాక మేజర్ న్యూస్ : కుక్కునూరు పల్లి మండలం పరిధిలోని కోనాయిపల్లి గ్రామంలో దహన సంస్కారాలకు గ్రామ మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి ఆర్థిక సాయం అందజేశారు గ్రామానికి చెందిన దున్నపోతుల మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఋషి వెంటనే గ్రామానికి వెళ్లి 8 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయం చేయడంలో ఎంతో సంతోషం ఉందని ఆ భగవంతుని కృప వల్ల వారి కుటుంబానికి తోచినంత సహాయం అందజేశారని ఆయన అన్నారు ముందుగా వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ ఉపేందర్ గౌడ్ ఆంజనేయులు పాల్గొన్నారు



# శ్రీ సాయి హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శుక్రవారం నాడు రహమత్ నగర్ లోని శ్రీ సాయి హాస్పిటల్ యాజమాన్యం నాగశ్రీ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సాయి హాస్పిటల్ యాజమాన్య దంపతులు నాగశ్రీ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ముస్లిం సోదరులు కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండటం చాలా సంతోషకరమన్నారు ముస్లిం పండుగలను హిందూ సోదరులతో కలిసి చేసుకోవడం హిందూ పండుగలను కూడా ముస్లిం సోదరులు పండుగ వాతావరణంలో కలిసిమెలిసి చేసుకోవడం నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ టిఆర్ఎస్ నాయకులు శమీ మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రంలో మళ్లీ బీజేపీ దే అధికారం

- భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించండి
- బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం
- పార్టీ శ్రేణుల సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్



రేగోడు సూర్య -మేజర్ న్యూస్: భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించండి అని జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. శనివారం రేగోడు లోని ఎల్లమ్మ దేవాలయం వద్ద పార్టీ శ్రేణుల సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు పార్టి శ్రేణుల తో కలిసి బైక్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ కేంద్రంలో మళ్లీ వచ్చేది బిజెపి ప్రభుత్వమే అనే ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ అభ్యర్థి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన యువత రేగోడు మండలం తో పాటు వట్ పల్లి మండలంలోని యువత పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఇటీవల బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిన సీనియర్ నాయకులు అరవింద్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఐమాక్స్ లైట్లు, సిసి రోడ్డు పనులు ఎంపీ బీబీ పార్టీల వల్లనే అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సంగప్ప, బీడే కన్నే హనుమంతు, బిజెపి నాయకులు అరవింద్ రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సంగమేశ్వర్, బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు సతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పీ.వీ కుమారునిగా జన్మించడం నా పూర్వజన్మ సుకృతం..!

## – పి.వి కుమారుడు పీ.వీ ప్రభాకర్ రావు..!

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : గౌరవ శ్రీ పీ.వీ నరసింహారావు గారి కుమారునిగా పుట్టినందుకు నేను ఎంతో గర్వపడుతున్నాను. అంతటి మేధావి కుటుంబంలో సభ్యుడిని కావడం పై ఆ భగవంతుడికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నను...!భారతరత్న అవార్డు అందుకునే సందర్భంలో గౌరవ అతిథిగా రాష్ట్రపతి భవన్ వెళ్లడం ఒక మధురానుభూతి. మా తండ్రి పీ.వీ గారికి అవార్డు రావడం పట్ల హర్షిస్తూన్నను. మన తెలుగు రాష్ట్రాలకు భారతదేశానికి మా తండ్రిగారు చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక భారతరత్న అవార్డు ప్రకటించడంలో కృషిచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి,భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి, కేంద్రమంత్రి అమిత్ షా గారికి,బిజెపి నాయకులకు,తెలుగు రాష్ట్రాల



నాయకులకు, మా శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మా తండ్రి గారికి శిరస్సు వంచి ప్రణమిల్లి నమస్కారం చేస్తున్నాను..!

## భారతీయ జనతా పార్టీ కొండపాక మండల కమిటీ ఎన్నిక



కొండపాక మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ కొండపాక మండల కమిటీని భాజాప మండల అధ్యక్షుడు నీల సత్యం ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు ఉపాధ్యక్షులుగా గజ్వేల్ శ్రీకాంత్ షేర్ నరేందర్ కోడూరు మల్లేశం మంచాల శ్రీనివాస్ బుడిగ బాలకిషన్
యమా సురేందర్ ప్రధాన కార్యదర్శిగా నల్ల మల్లేశం భాష మీద ప్రశాంత్ పడమటి నరేందర్ రెడ్డి కార్యదర్శులుగా తాటోజీ రమేష్ వెన్నెల నరసింహారెడ్డి నీల వేణు జయ రాములు రాజు సురేష్ కోశాధికారిగా తిరుపతి పాండు అధికార ప్రతినిధిగా కాటమైన సాగర్ వివిధ మో ర్చల అధ్యక్షులు యువ మోర్చ తాళ్లపల్లి ప్రవీణ్ కిసాన్ మోర్చా తుప్పల స్వామి ఎస్సీ మోర్చా ముత్యాల నరసింహులు ఎస్టి మోర్చా దేవర శ్రీనివాస్ ఓబిసి మోర్చా గజ్వేల్ పాండరి కార్యవర్గ సభ్యులుగా అనిల్ లింగం పండరి స్వామి అభిలాష్ రెడ్డి కిషన్ వెంకటేష్ లను మండల కమిటీలో నిర్ణయించినట్లు సత్యం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధితోపాటు వచ్చే పారమెట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు తనవంతు కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు కమిటీ సమావేశానికి బిజెపి నాయకులు గురువారెడ్డి మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హోరుగా సాగుతున్న జహీరాబాద్ పార్లమెంటరి సన్నాహక సమావేశాలు





నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల సన్నాహక సభ నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ యందు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన సభలో పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ హాజరు అవ్వగా వారికి మద్దతుగా జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్ రావు సంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్మెన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి మాజీ శాసన సభ అద్యక్షులు బాన్స్ వాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రసంగించారు ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డీ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు గాలి అనిల్ కుమార్ ఉద్యమ నాయకుడు ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమైన ఉంటాడు కావున ఆయన గెలుపు కోసం మనమందరం కష్టపడి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుంధామన్నరు కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు100 రోజులుగా మీరందరూ గమనిస్తున్నారు కరెంటు కష్టాలు వస్తున్నాయి రైతు బంధు ఇస్తామని ఇవ్వలేదు 2 లక్షల ఋణ మాఫీ చేస్తామని చెయ్యలేదు ప్రజలకు చేయాల్సినవి చెయ్యకుండా మోసపూరిత మాటలతో జనానికి కొట్లాటలు పెడుతున్నారు ఇబ్బందులకు గురి చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలంటే కారు గుర్తుకు ఓటు వేసి కేసీఅర్ కి కానుకగా ఇద్దం అన్నారు ఇంకా చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ వాళ్ళు పనికి రాని మాటలు విద్యార్థులకు ఒక్క ఉద్యోగాలు ఇవ్వకుండా ఎవేవో మాటలు చెప్తున్నారు బీఅర్ఎస్ పార్టీ నాయకులు కొందరు రాష్ట్ర మంత్రి మాటలకు లొంగీ పార్టీని వీడి కాంగ్రెస్ లోకి వెళ్తున్నారు వాళ్ళు వలస వాదులు ఉన్నవాళ్లు తులసి మొక్కలు గంజాయి మొక్కలు పోతూనే ఉంటాయి కావున ఉన్న ప్రతి కార్యకర్త ఒక్క సైన్యంలాగ పని చేయాలన్నారు బీఅర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులకు ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యరంటిలు 420 హామీలు నెరవేర్చడం లేకుండా ఉంది కావున ప్రజలకు తెలియజేస్తూ ముందుకెళ్ళలనారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల జెడ్పిటిసి లు ఎంపీపీ లు మండల పార్టీ అధ్యక్షులు పరమేశ్వర్ గంగారాం రామ్ సింగ్ మురళి పంతులు పండరి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీ లు మాజీ మున్సిపల్ ఛైర్మన్ నజీబ్ వైస్ ఛైర్మన్ పర్శురం కౌన్సిలర్ లు మాజీ అత్మ ఛైర్మెన్ దిలీప్ మరియు కమిటీలు మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ అభిమానులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమణపై
# చర్యలు తీసుకోవాలి

### –బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేష్ గౌడ్



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూముల ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేష్ గౌడ్ అన్నారు. శనివారం నారాయణరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణ రావు పేట మండలంలో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున ఆక్రమణకు గురవుతున్న చర్యలు తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మండల కేంద్రంలోని 1645 సర్వే నంబర్ లో 20 ఎకరాల ప్రభుత్వ భూమి లో సగానికి పైగా కబ్జాకు గురైందని, ఆ భూమిని ఈనెల 22న కోందరు వ్యక్తులు అక్రమంగా చదును చేస్తుండగా, ఎమ్మార్వో లక్ష్మారెడ్డి కేవలం వాహనాన్ని మాత్రమే సీజ్ చేసి, వ్యక్తులను వదిలివేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఆ భూమి ఆక్రమిస్తున్న అక్రమ దారులు ఎవరో ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారని అధికారులను ప్రశ్నించారు. అసలు మండలంలో ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో, ఎక్కడ అక్రమణకు గురయ్యాయో అధికారులు ఎప్పుడైనా సర్వే చేశారా అని ప్రశ్నించారు. వారం పది రోజులలో భూమిని చదును చేసిన వారి వివరాలను వెల్లడించకపోతే బిజెపి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన రెవెన్యూ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు.

## కేంద్రంలో మూడోసారి బిజెపి
# ప్రభుత్వం ఏర్పాటు కాయం

### 400కు పైగా పార్లమెంట్ స్థానాలు గెలుస్తామని ధీమా...
### జహీరాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బీబి పాటిల్..



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు.. పెద్ద శంకరంపేట్ మండల అధ్యక్షులు కోణం విట్టల్ ఆధ్వర్యంలో చీలపల్లి మూసాపేట్, జమ్మికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీకి చెందిన వందమంది యువకులు గ్రామస్తులు జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బివి పాటిల్ సమక్షంలో బిజెపి పార్టీలో కి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో 400 పైగా పార్లమెంటు స్థానాలను గెలుచుకొని మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.. బిజెపి కార్యకర్తలు నాయకులు గ్రామాలలో ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ... మరోసారి బిజెపిని గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి. రాష్ట్ర నాయకులు మారుతి రెడ్డి,అధికార ప్రతినిధి సంగప్ప, పత్రి రామకృష్ణ,.. మాజీ సర్పంచులు.. నాయకులు సూర్య ప్రకాష్, పుట్టి అశోక్ సుభాష్ నాయక్, భాను, గంగారాం, రమేష్, శ్రీశైలం,.. శ్రవణ్ కుమార్,.. కృష్ణ, . అనిల్, సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. చిలపల్లి గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి విట్టల్. ఆధ్వర్యంలో 50 మందికి పైగా యువకులు.. మూసాపేట గ్రామానికి చెందిన గంగారెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా యువకుడు బిజెపిలో చేరారు.

# వీగిన అవిశ్వాసం
## కొనసాగనున్న వైస్ ఎంపీపీ




కొండపాక మేజర్ న్యూస్ : ఉమ్మడి కొండపాక మండలం వైస్ ఎంపీపీ పై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కావాల్సిన మెజార్టీ లేకపోవడంతో అవిశ్వాసం వీగి పోయిందని గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్ తెలిపారు శనివారం కొండపాక మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన అవిశ్వాస తీర్మానంలో ఆయన మాట్లాడుతూ ఆయన తెలిపారు మొత్తం 14 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా 9 మంది సభ్యులు అవిశ్వాసానికి కావాల్సి ఉండగా ఏనంది మంది సభ్యులు మాత్రమే హాజరు కావడంతో అవిశ్వాసం వేగిపోయిందని ఆయన తెలిపారు వైస్ ఎంపిపి దేవి రవీందర్ పదవిలో కొనసాగుతారని అన్నారు ఈ కార్యక్రమంలో కొండపాక ఎంపీడీవో వెంకటేశ్వర్లు తాసిల్దార్ దిలీప్ నాయక్ ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నిబంధనల మేరకు ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రణ చేపట్టాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రణను ఎన్నికల సంఘం నిబంధనలు ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ పేర్కొన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు తో కలసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, ఇతర మెటీరియల్ ముద్రించినప్పుడు లేదా ప్రచురించినప్పుడు తప్పనిసరిగా ప్రింటర్, ప్రచురణ కర్త పేర్లు, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్లు ప్రింట్ లైన్ యందు స్పష్టంగా సూచించాలని, ముద్రించబడిన ప్రతులను ( ప్రింటడ్ మెటీరియల్ కాపీలను) 3 అదనపు ప్రింట్ లతో పాటు ప్రింట్ చేసిన మూడు రోజుల్లోపు ప్రచరణ కర్త నుండి పొందిన డిక్లరేషన్ తో సహా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం నందు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 127(ఏ) ప్రకారం పంపాలని తెలిపారు.జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ లు ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, మొదలైన వాటి ముద్రణ చేపట్టే ముందు నిర్దేశించిన ప్రోఫార్మా లో సెక్షన్ 127 ఏ (2) ప్రకారం ప్రచురణకర్త నుంచి డిక్లరేషన్ పొందాలని, డిక్లరేషన్ పై ప్రచురణకర్త సంతకం, సూచించిన ఇద్దరు వ్యక్తులచే ధ్రువీకరించబడాలని, దీనిని జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి పంపే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ యజమాని ధ్రువీకరించాలన్నారు.ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్ తో పాటు సూచించిన ప్రోఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య సదరు ప్రింటింగ్ పనికి వసూలు చేసిన ధరకు సంబంధించిన సమాచారాన్ని కూడా ప్రింటర్లు మూడు రోజుల్లోపు అందించాలని, అట్టి ప్రతి ముద్రించిన మూడు రోజుల్లోపు ముద్రించిన ఎన్నికల కరపత్రాలు పోస్టర్లు మొదలైన వాటికి సంబంధించిన సమాచారాన్ని ప్రింటర్ ఒకేసారి కాకుండా విడిగా అందించాలని, ఈ ఆదేశాలు ఉల్లంగిస్తే చట్ట ప్రకారం ప్రింటింగ్ ప్రెస్ లైసెన్స్ రద్దు చేయడంతో సహా ప్రింటింగ్ ప్రెస్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి అన్నారు.ఈ సమావేశంలో జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఏస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పదోతరగతి విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు చంద్ర భాను పై చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనోజ్ చౌదరి కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం రోజున వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రభుత్వ టీచర్ల పైన చర్యలు తీసుకోవాలని గతంలో కూడా నంగునూర్ పాఠశాలలో జరిగిన సంఘటనలపై కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చేర్యాల పట్టణంలో ఏలాంటి పర్మిషన్ లేకుండా శ్రీ చైతన్య పాఠశాల దాదాపు సంవత్సరం పాటు నడుస్తుందని వీటిపైనా ఎన్నోసార్లు జిల్లా విద్యాశాఖాధికారి కి కంప్లైంట్ ఇచ్చిన చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. పర్మిషన్ లేని చేర్యాల లో గలశ్రీ చైతన్య స్కూల్ పైన బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని మున్సిపల్ అధికారులు స్కూలు సీజ్ చేశారు .సీజ్ చేసిన స్కూలు మరియు ఓపెన్ చేయొద్దని శ్రీ చైతన్య పాఠశాలలు మళ్ళీ తెరవద్దని కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్ కొండంసంజీవ్ కుమార్ ఆముదాల రంజిత్ రెడ్డి శేఖర్ పాల్గొన్నారు

# సాగర ఉప్పర సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభ పాల్గొన్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సాగర ఉప్పర కుల సంఘం యొక్క ఆధ్వర్యంలో శనివారం నారాయణఖేడ్ శాసన సభ్యులు పట్లోళ్ళ.సంజీవ రెడ్డి కి సన్మాన సభ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పారి శేఖర సగర ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి శాలువ పూలదండతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా సాగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సంఘం సభ్యులు మాట్లాడుతూ తమకి ఒక కుల సంఘ భవనం కేటాయించాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ సగర సంగం సభ్యులతో తన తండ్రికి మరియు తనకి మరియు మాధవ్ రావు సగర ఉదయ్ రావు సగర వారితో మంచి అనుబంధం ఉందని వారు అన్నారు సంఘ సభ్యులు అడిగిన భవనానికి కలెక్టర్ మరియు ప్రభుత్వంతో మాట్లాడి తొందరగా వచ్చేలా చేస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్ సాగర సంగం తాలూకా అధ్యక్షులు నారాయణ స్టేట్ జెయింట్ సెక్రెటరీ ఉప్పరి యూత్ తాలూకా అధ్యక్షులు బాలరాజ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మన్ కాంట్రాక్టర్ ప్రశాంత్ సాగర్ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు








# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



తూప్రాన్ : మేజర్ న్యూస్ : తూప్రాన్ లోనీ లక్ష్మీ గార్డెన్ లో జరిగిన వివాహ వెడుకల్లో మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో శివనీపెట్ జడ్పిటిసి పబ్బ మహేష్ , టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్, దంతాన్ పల్లి దుర్గం రమేష్, పాల్గొన్నారు.

# నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి కుమార్తి కుమారుని నూతన వస్త్రధారణ కార్యక్రమం శనివారం జరుపగా అట్టి కార్యక్రమానికి కుటుంబ సమేతంగా పాల్గొని ఆ చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి సతీమణి అనుపమ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ళ.సుధాకర్ రెడ్డి ఎంపీపీ తనయుడు రమేష్ చౌహన్ మాజీ సర్పంచ్ పల్లవి పరశురామ్ శంకర్ ముదిరాజ్ బి.రాజు కుటుంబ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంట్ ఎన్నికలలో బీసీలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీకే మా సంపూర్ణ మద్దతు మహమ్మద్ ముభారక్ అలీ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ ముహమ్మద్ ముభారక్ అలీ. తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ ముహమ్మద్ ముభారక్ అలీ తెలిపారు ఈ మేరకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ముందుగా నన్ను జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా ప్రకటించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు మరియు ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ లకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అలాగే దూదేకుల సామాజిక వర్గానికి కూడా ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మా రాష్ట్ర కార్యవర్గ పెద్దల ఆదేశాల మేరకు ఫెడరేషన్ కులాల డిమాండ్లకు అనుకూలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకే మా పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.

# స్థానికేతరులు గెలుసుడు... అభివృద్ధిని మరుసుడు

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



గాజులరామారం మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 125 – గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ఆధ్వర్యంలో శనివారం పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ కొడంగల్ లో ఓడి గత పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో గెలిచిన రేవంత్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు ఎంత వెచ్చించారో ప్రజలకు తెలియజేయాలన్నారు. స్థానికంగా ఓడిన నేతలు స్థానికేతర ప్రాంతాలైన మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో గెలవడం, అభివృాఎద్ధిని మరవడం పరిపాటిగా మారిందన్నారు. గత పదేళ్ల కాలంలో నగరాభివృాఎద్ధి కేవలం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతోనే జరిగిందని, ఒక్క రూపాయి కూడా ఎంపీ నిధుల నుంచి వెచ్చించి అభివృాఎద్ధి చేసిన పాపాన ఈ జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు పోలేదన్నారు. అసలు హుజురాబాద్ లో ఓడిన ఈటెల రాజేందర్ కు, చేవెళ్ల వాస్తవురాలైన పట్నం సునీతా మహేందర్ రెడ్డిలకు మల్కాజ్గిరితో ఏం సంబంధం...? అసలు వాళ్లకు మల్కాజ్గిరి లోని సెగ్మెంట్లలో నెలకొన్న సమస్యలపై అసలు అవగాహనే లేదన్నారు. మరో మారు వీళ్లను గెలిపిస్తే హెలికాప్టర్లలో వచ్చి హాయ్... భాయ్ లు చెప్పి వెళ్లిపోతారే గాని ప్రజా సమస్యలను పరిష్కరించే సత్తా ఈ రెండు పార్టీలకు, ఆ పార్టీ నాయకులకు లేవన్నారు. అదే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి స్థానికుడు, మన మధ్య ఉంటూ మన అభివృాఎద్ధి కోసం పనిచేసే వ్యక్తి అని, ఇప్పటికే గత 20 ఏళ్లుగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లో ఉన్న నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తే కేంద్రంతో కొట్లాడి మరిన్ని నిధులు తెస్తాడని, మన ప్రాంతాన్ని మరింత అభివృాఎద్ధి చేసుకోవచ్చన్నారు.

**వివేకన్నను దీవించినట్లే నన్ను దీవించండి : రాగిడి...** అనంతరం మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత 20 ఏళ్లగా నేను ప్రజా క్షేత్రంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ నిత్యం ప్రజల్లోనే ఉన్నానన్నారు. వివేకన్నను దీవించి రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో ఎలా గెలిపించారో... మరో మారు నన్ను నీ సోదరుడిగా, మీ ఇంట్లో కుటుంబ సభ్యుడిగా భావించి దీవించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఇంట గెలవక రచ్చ గెలవాలనుకునే నాయకులకు ప్రజలు రానున్న ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పి ఇంటికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, చిన్న చౌదరి, గోవర్ధన్ రెడ్డి, మహేష్, నవీన్, ప్రవీణ్, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద





కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం 131–కుత్బుల్లాపూర్ డివిజన్ ఐడిపిఎల్ గ్రౌండ్ లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వాకర్స్ తో సమావేశమై రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో హైదరాబాద్ నగరాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో అండర్ పాసులు, ఫ్లైఓవర్లు, లింకు రోడ్ల నిర్మాణంతో ఎంతో అభివృాఎద్ధి చేశామని, రానున్న రోజుల్లో నగరం మరింత అభివృాఎద్ధి చెందాలంటే మరో మారు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో 127 డివిజన్ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, 131 డివిజన్ మాజీ కార్పొరేటర్ కే.ఎం. గౌరీష్, బిఆర్ఎస్ పార్టీ కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ జయరాం, రంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలతోనే మంచి గుర్తింపు

## బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండు యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమంచి సమాజ నిర్మా ణం కోరుతు తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించే సామాజిక సేవలతోనే ప్రతి వ్యక్తికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని తెలంగాణ బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండు యాదవ్ తెలిపారు. సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేసి ఆల్ ది బెస్ట్ అర్ట్స్ అకాడమీ సామాజిక సంస్థ నుంచి విశిష్ట ప్రతిభ సేవారత్న పురస్కారం అవార్డు అందుకున్న వనస్థలిపురంనకు చెందిన కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అశ్విని ఆంజేయులును ఘనంగా సత్కరించారు. శనివారం హోటల్ అశోకలో తెలంగాణ బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర అద్యక్షుడు పాండు యాదవ్ మాట్లాడుతూ సామాజిక సేవలతోనే ప్రతి వ్యక్తికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని, సమాజ సేవలో యువత ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో అవార్డు అందుకోవాలని, సమాజ అభివృద్దికి ఆంజనేయలు మరిన్ని సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి కులాల మేధావుల ఫోరం అధికార ప్రతినిధి అక్కల బాబు, బిసిసెల్ అధికార ప్రతినిధి సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర యువత అధ్యక్షుడు చెన్నయ్య, ఉపాధ్యక్షుడు కాశీనాద్, విజయ్‌కుమార్, నరహరి, శివకుమార్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ్ హనుమాన్ దేవాలయాన్ని సందర్శించిన భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః కార్వాన్ జియాగూడలోగల హనుమాన్ మఠ్‌లో శనివారం పంచముఖి హనుమాన్ సేవా దళ్ జియాగూడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బజరంగ్ సేనా అధ్యక్షులు పాల్గొని మఠంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్‌జీ మహరాజ్ ప్రత్యేకంగా ఆయనను ఆశీర్వదించగా,నిర్వాహకులు మహేందర్ గుల్లపల్లి ఆయనను శాలువాకప్పి ఘనంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు సూర్య శుక్లా, రామేశ్వర్ మిశ్రా, పవన్ గౌర్,సర్దార్ గుర్‌మీత్‌సింగ్,రాహుల్,విజయ్‌కుమార్, జస్వంత్,వెంకట్, పవన్ ఇండోరియా, పురుషోత్తం,పూజారి శంకర్‌జీ,దీపక్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డిని సత్కరించిన సంఘ సేవకుడు రిథేష్ జాగిర్దార్.....



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః రాబోవు లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నియోజకవర్గం లోక్‌సభ ఎన్నికల అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేపథ్యంలో సంఘ సేవకులు రిధేష్ జాగిర్దార్,దినేష్ గోసర్‌లు ప్రత్యేకంగా కేంద్ర మంత్రి సతీమణి జి. కావ్యరెడ్డి కాచిగూడలోని శ్రీరామ ఎన్‌క్లేవ్ అపార్టుమెంట్‌కు ఎన్నికల ప్రచారం నిమిత్తం విచ్చేసిన సంధర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు.

## క్యాపిటల్ పార్కులో థీమ్‌తో ఎఫ్‌కేఫ్ అండ్ బార్ ప్రారంభం



హైదరాబాద్,మేజర్ న్యూస్: మాదాపూర్ లోని క్యాపిటల్ పార్కులో అత్యాధునిక థీమ్ తో ఎఫ్ కేఫ్ అండ్ బార్ శనివారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ కేఫ్ అండ్ బార్ యొక్క గ్రాండ్ లాంచ్తో కేఫ్ లైఫ్ అండ్ బార్ ఎంటర్టైన్మెంట్ యొక్క కొత్త తరుణాన్నికి వేదికను ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషిస్తున్నాం అని ఎఫ్ కేఫ్ అండ్ బార్ నిర్వహకులు రవి కిరణ్ తెలిపారు.హైదరాబాద్ లో మొట్టమొదటి సారి వినూత్న కాన్సెప్ట్ తో ఉంది,మంచి అనుభూతిలో మునిగి పోయేలా చేస్తుంది. ఎఫ్ కేఫ్ ఎక్కువగా ఇష్ట పడేవారికి మంచి అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం. ఇక్కడ ప్రపంచ స్థాయి ఆతిథ్యంతో కొత్త కొత్త థీమ్స్ తో వినూత్న ఏర్పాటు చేశాం అన్నారు. ఎఫ్ కేఫ్ అండ్ బార్ హైదరాబాద్ యొక్క కేఫ్ లైఫ్ వారికి మ్యూజిక్ తో పాటు మంచి ఫుడ్,పల్సేటింగ్ బీట్లు, రుచికరమైన పానీయాలు అద్భుతమైన వంటకాలను అందిస్తుంది. ఈ వేదిక పార్టీ ఔత్సాహికులు సెలబ్రిటీలకు మంచి పార్టీ ప్లేస్ అని తెలిపారు..ఈ గ్రాండ్ లాంచ్ కార్యక్రమంలో బిగ్ బాస్ సన్నీ, అర్జున్, మెహబాబ్,.అశ్వని, తనీష్, నవీన్, మహేష్, సినీ తారలు పాల్గొన్నారు. ఎఫ్ కేఫ్ అండ్ బార్ అత్యాధునిక థీమ్ ను కలిగి ఉంది, ఇందులో కైనెటిక్ లైట్లు, అతిపెద్ద లాంజ్, విశాలమైన స్థలం ఉన్నాయి, ఇక్కడ విద్యుదీకరణ లీనమయ్యే వాతావరణాన్ని సృాఎష్టిస్తాయి.





# సికింద్రాబాద్‌లో ప్రారంభమైన హునార్ మహోత్సవ్ ఎగ్జిబిషన్







హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హునార్ మహోత్సవ్ ఎక్స్‌పో గాంధీ స్మృతి దర్శన్ సమితి న్యూఢిల్లీ సహకారంతో హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రారంభమైంది. భారతదేశపు హస్తకళలు, వంటకాలు మరియు సంస్కృతి యొక్క మహోన్నత వారసత్వం ను ప్రతిబింబించే శక్తివంతమైన ప్రదర్శనను ఇది అందిస్తుంది. మార్చి 28 నుండి ఏప్రిల్ 8 వరకు, సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో 12 రోజుల పాటు జరిగే ప్రదర్శనను సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సీఈఓ, డి. మధుకర్ నాయక్, ప్రారంభించారు. 25 కంటే ఎక్కువ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుండి 350 మంది కళాకారులు , చేతివృత్తుల వారిని కలిగి ఉన్న హునార్ మహోత్సవ్ ఎక్స్‌పో వివిధ రకాల చేతితో తయారు చేసిన వస్తువులను అందిస్తుంది. అప్లిక్ వర్క్ నుండి జనపనార-చెరకు హస్త కళల వరకు, ఇత్తడి ఉత్పత్తుల నుండి చెక్క బొమ్మలు మరియు మరెన్నో వీటిలో ఉంటాయి. భారతదేశంలోని నైపుణ్యం కలిగిన కళాకారుల యొక్క హస్తకళ మరియు విశిష్ట సాంస్కృతిక సంప్రదాయాలను అన్వేషించే అవకాశం సందర్శకులకు ఉంటుంది. ఈ సందర్భంగా గాంధీ స్మృతి దర్శన్ సమితి వైస్ చైర్మన్, మరియు స్వయంప్రతిపత్త సంస్థ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం. భారతదేశం, న్యూఢిల్లీ, విజయ్ గోయెల్, మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ కేవలం ప్రదర్శన మాత్రమే కాదు; వైవిధ్యం, స్థిరత్వం మరియు భారతీయ చేతిపనులు , సంస్కృతి యొక్క వేడుక. మీరు సంప్రదాయ కళల అభిమాని అయినా, ఆహార ప్రియులైనా లేదా సంగీత ప్రేమికులైనా, ప్రతి ఒక్కరూ కనుగొని, మెచ్చుకోవడానికి ఇక్కడ ఏదో ఒకటి ఉంటుంది. ఈ ప్రదర్శన సందర్శకులకు ఎలాంటి ప్రవేశ రుసుము లేదు... అని అన్నారు.ప్రతి ఒక్కరూ భారతదేశ హస్తకళా నైపుణ్య వీక్షణ మరియు రుచుల ఆస్వాదనను ఎలాంటి ఖర్చు లేకుండా చేయగలరు. మీరు కళాప్రేమికులైనా , ఆహార ప్రియులైనా లేదా భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని అన్వేషించాలనే ఆసక్తి ఉన్నవారైనా, ఎక్స్‌పో ప్రతి ఒక్కరికీ ఆనందం అందిస్తుంది. మార్చి 28 నుండి ఏప్రిల్ 8, 2024 వరకు, సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో మాతో చేరండి మరియు హునార్ మహోత్సవ్ ఎక్స్‌పోలో భారతదేశ అందాలు, రుచులు మరియు సంప్రదాయాలను ఆస్వాదించండి. అని తెలిపారు

# బీజేపీపై ప్రజలలో సానుకూల ధోరణి

## - దోమ మండలంలోని ప్రజా ఆశీర్వాద యాత్రలో కొండా విశ్వేశ్వర రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజలలో సానుకూల ధోరణి వ్యక్తమవుతుందని బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా ఆశీర్వాద యాత్ర శనివారం దోమ మండలంలోని పాలేపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఓటేసిన వారు ఇప్పుడు బీజేపీకి ఓటేయడానికి సిద్ధమవుతున్నారన్నారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్ల విశ్వసానికి ప్రతీక అన్నారు. ప్రస్తుత కాలంలో బలమైన నాయకత్వం అవసరమన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా నడుస్తుందన్నారు. నరేంద్ర మోడీ ప్రతినిధిగా పోటీ చేస్తున్న తనకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడు కోట్లు అప్పులు చేసిందన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. ఇప్పటికైనా ఓటు బ్యాంకు రాజకీయాలు పక్కన పెట్టాలన్నారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్య, వైద్యంపై దృష్టి సారించాలన్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగు పర్చాలన్నారు. పరిశుభ్రమైన తాగినీటిని అందించాలన్నారు. కేంద్రం ఇస్తున్న పథకాలను సైతం రాష్ట్ర ప్రభుత్వం తమ పేరు చెప్పుకుంటుందని చెప్పారు. ఇది సొమ్మొకరిది సోకొకరిదిలా ఉందన్నారు. ఆరు గ్యారంటీలు ఆరు మోసాలన్నారు. ఇప్పటివరకు ఏ గ్యారంటీ కూడా సరిగా అమలు కాలేదన్నారు. వైద్య రంగం వెనకబడి ఉందన్నారు. చాలా మంది మోకాళ్ళ నొప్పులతో బాధ పడుతున్నారని చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. దీంతో ప్రజలు సతమతం అవుతున్నారని తెలిపారు. ఇకనైనా అడ్మినిస్ట్రేషన్ పై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# ఈటల రాజేందర్‌తో మార్నింగ్ వాకర్స్ సమావేశంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శనివారం ఫతే నగర్ డివిజన్ లోని ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్ లో మార్నింగ్ వాకర్స్ తో మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్నింగ్ వాకర్స్ వారు ఎదురుకుంటున్న సమస్యలను ఈటెల రాజేందర్ కి తెలిపారు. వారి సమస్యలను అధికారంలో రాగానే పరిష్కరిస్తానని ఈటెల రాజేందర్ తెలిపారు. యోగా చేస్తున్నవారిని కలిసి తమకు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం భరత్ నగర్ లోని భరత్ నగర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలిసారు. తనను మల్కాజిగిరి ఎంపీగా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఖైత్లాపూర్ గ్రౌండ్స్ లో క్రికెట్ ఆడుతున్న యువకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ మాధవరం కాంతారావు, పాపయ్య గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్ కృష్ణగౌడ్, కంచి మహేందర్ వివిధ డివిజన్ల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీనగర్ డివిజన్ లో స్వాన్ లేక్ అపార్ట్మెంట్ లో పరిచయ కార్యక్రమంలో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ సభ్యులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం చేపట్టిన పథకాలతో దేశం అభివృద్ధి చెందిందని అన్నారు. అపార్ట్మెంట్ సభ్యులకు మద్దతు కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభ్యుదయనగర్ కాలనీలో నరేందర్‌బాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 30) : ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగించుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కాంగ్రెస్ నేత నాగుల నరేందర్, సామాజికవేత్త నరేందర్‌బాబులు అన్నారు. శనివారం అభ్యుదయనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో ప్రముఖ పర్యావరణ, సామాజికవేత్త నరేందర్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు. సన్‌సిటీ షాలిని ఆసుపత్రి డాక్టర్ షాలిని తన సిబ్బందితో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగుల నరేందర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగుల నరేందర్ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసేందుకు సామాజికవేత్త నరేందర్‌బాబు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా షాలిని ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది సైతం వైద్య శిభిరంలో పాల్గొని ప్రజలకు ఉచిత సేవలు అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహించడం వల్ల ప్రజలు ఈ సేవలను ఉచితంగా వినియోగించుకోవడానికి చక్కటి అవకాశంగా ఉంటుందన్నారు. అనంతరం డాక్టర్ షాలిని మాట్లాడుతూ.. అత్యాధునిక నూతన పరికరాలు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. తీవ్రమైన కంటి సమస్యతో బాధపడేవారు ఒకసారి ఆసుపత్రిని సందర్శించాలన్నారు. హైదర్‌షాకోట్ థైరోకేర్ డయాగ్నోస్టిక్ సెంటర్ సిబ్బంది ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో సుమారు 60 మంది ఈ సేవలను వినియోగించుకున్నట్లు నిర్వాహకుడు నరేందర్‌బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రమణారావు, రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 30) : మండల పరిదిలోని చంద్రధన గ్రామానికి చెందిన మైసగళ్ళ చంద్రయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. బాదిత కుటుంబ సభ్యులను శనివారం పరమర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి 3వే రూపాయలు, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి 2వేల రూపాయలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుల తరపున 5వేల రూపాయలఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకుఅందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి రాములు, కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, భక్కి రఘు, సిమ్మారెడ్డి, పెంటారెడ్డి, మధు, వెంకట్‌రెడ్డి, జంగయ్య, సాకలి అంజయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రకటనలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలి

## ఎంసీఎంసీ మీడియా సెంటర్ ప్రారంభోత్సవంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ ,జిల్లా అదనపు ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ రెవెన్యూ, వేంకటేశ్వర్లు.





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని రూం నెం జి1లో శనివారం జిల్లా అదనపు ఎన్నికల అధికారి / అదనపు కలెక్టర్( రెవిన్యూ) వెంకటేశ్వర్లతో, జిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎంసీఎంసీ మీడియా సెంటర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఎం.సీ.ఎం.సీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటన ప్రసారం చేయడం సంబంధిత ,అభ్యర్థి ప్రచార వ్యాయం లో లెక్కించడం ,సోషల్ మీడియాలో అభ్యర్థు లు రాజకీయపార్టీల ప్రకటన వంటి వాటిని సకాలంలో ఆమోది స్తూ మంజూరు చేయాలని సూచించారు . శాటి లైట్ చానల్స్ లో వచ్చే వార్తలను పూర్తి స్థాయిలో రికార్డు చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, ఈ పేపర్లు ,టెలివిజన్ ఛానళ్లు ,స్థానిక కేబుల్ నెట్వర్కు, సోషల్ మీడియా ,మూవీహౌస్ లు సంక్షిప్త సందేశాలు ఇతర ఆడియో వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలు ఎంసిఎంసి నుండి ముందస్తు పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఎన్నికలు నిస్వక్షపాతంగా సజావుగా నిర్వహించేందుకు మీడియా సహకారం అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్టప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రకటనలు ప్రసారం చేయవద్దని అట్టి వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటన పరిశీలించి పేడ్ న్యూస్ పరిశీలనకై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎం సి ఎం సి మీడియా సెంటర్ ను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి సి-విజిల్ యాప్ ప్రతి పౌరుడు ఆయుధం ఓటర్ లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని,సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదు లపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమేటిగ్గా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపలన్నరు.యువత సి-విజిల్ యాప్ ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను, ఉల్లంఘన లను తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలోని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుండి సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంటాయి.సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేయాలని, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, వంద నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

### డయల్ 1950 టోల్ ఫ్రీ

వివిధ రాజకీయ పార్టీలు , లేదా అభ్యర్థులు చేసే ప్రలోభాలు నగదు ,మద్యం, చీరలు,వస్తువుల

లాంటి సంబందించిన పిర్యాదులను 1950 టోల్ ఫ్రీ కి ఫోన్ లో సమాచారం ఇవ్వలని, 24 గంటలు అందుబాటులో ఉంటదని ,ప్రజలు సంప్రదించాలని తెలిపారు.ఎన్నికల అనుమతులు సువిధా తో ఎంతో సులువు సాధారణ ఎన్నికలు 2024,ఎన్నికల నియమావళి లో బాగంగా వివిధ రాజకీయ పార్టీలు,అభ్యర్థులు ,పబ్లిక్ మీటింగ్ లు ,ర్యాలీలు , వివిధ ప్రచార వాహనాలు, తాత్కాలిక పార్టీ కార్యాలయా లు, మైక్ లు , లౌడ్ స్పీకర్లు,బ్యారికేడ్స్, హెలికాప్టర్ లాండింగ్, లాంటి అన్ని రకాల అనుమతుల కోసం సువిధా ఆన్ లైన్ పోర్టల్ లో ధరఖస్తు చేసుకోని ,

అనుమతి పొందాలని తెలిపారు.సరైన వివరాలు దరఖస్తులో పొందపరిచిన వివిధ రాజకీయ పార్టీలా,అభ్యర్థుల యొక్క ధరఖస్తు కు కేవలం 48 గంట లో నే అనుమతి పొందడం జరుగుతుందని తెలిపారు.సువిధ ఆన్ లైన్ పోర్టల్ ని జిల్లా ప్రజలు ,వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఉపయోగించుకోవలన్నరు.ఈ కార్యక్రమం లో ఎలక్షన్ సూపర్డెంట్ హర్దీప్ సింగ్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, నోడల్ అధికారులు ఎలక్షన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడే బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో మెగా రక్తదాన శిబిరం రండి పాల్గొనండి

## రక్తాన్ని ఇవ్వండి తోటి మనిషికి సహాయం చేద్దాం : డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ నాల్కల్ మండలంలోని బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం రేజింతల్ శివారులో గల క్రీస్తు పురం పులిలోంక బెతేస్ద ప్రార్థన మందిరంలో నేడే అదివారం నాడు ఈస్టర్ పండుగ సందర్భంగా ఉదయం 10 గంటలకు మెగా రక్త దాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ తెలిపారు రక్తం అందక ప్రతిరోజు కొన్ని వందల మంది చనిపోవడం జరుగుతుంది కావున ఈయొక్క రక్త దాన శిబిర కార్యక్రమంలో పాల్గొని రక్తాన్ని ఇచ్చి కొంతమంది ప్రాణాలైనా మనం కాపాడవచ్చని అంతేకాకుండా తోటి మనిషికి సాయం చేద్దాం అని డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ పిలుపునిచ్చారు



# గంజాయి సాగు పై ఎక్సైజ్ అధికారుల ఉక్కుపాదం

– 12 గంజాయి మొక్కల స్వాధీనం – దీని విలువ లక్ష 20 వెయ్యిలు



రేగోడు సూర్య– మేజర్ న్యూస్: ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం ఎక్సైజ్ సిఐ నాగేశ్వరావు, ఎస్సై మాన్ సింఘ్ సిబ్బందితో కలిసి రేగోడు మండలంలోని ప్యారారం గ్రామ శివారు వ్యవసాయ క్షేత్రంలోని జొన్న పంటలో అంతర మిశ్రమ పంటగా సాగుచేస్తున్న 12 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయన్నారు. వీటి విలువ సుమారు ఒక లక్ష ఇరవై వేలు ఉంటుందన్నారు. సంబంధిత యజమానురాలు నేనావత్ రామినిబాయి భర్త గుండ్యా నాయక్ నివాసం పట్టేపొలం తాండ కు చెందిన యజమాని పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ దాడులలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సిద్దయ్య, సర్దార్ అలీ, రవి, వెంకటేశ్, సురేశ్, వేణు, ప్రశాంత్ లు తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

# అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు త్రాగునీరు అందించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లుతో యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ స్థానిక సంస్థలు




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గ్రామాలలో మంచినీటి సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే అందుకు ప్రత్యాన్మయంగా త్రాగునీరు అందించడానికిచర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ ఆర్ డబ్ల్యూఎస్, గ్రిడ్, పంచాయతి ,మున్సిపల్ అధికారులను ఆదేశించారు.శనివారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో వేసవిలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలు, వివిధ దశలలో ఉన్న పనుల పురోగతి పై ఆర్.డబ్ల్యూ.ఎస్, గ్రిడ్, మండల ప్రత్యేక అధికారులు, ఎం.పీ.డి.ఓ లతో గ్రామ పంచాయితీ,మున్సిపల్ వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయితీ మున్సిపల్ లలో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.సుదీర్ఘ సమీక్ష నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ గ్రామ మున్సిపల్,పంచాయతి వారిగా పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను మంచినీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు.మున్సిపల్,గ్రామాలలో మరమ్మత్తులలో ఉన్న బోర్లు, చేతి పంపులు, మంచినీటి పైపులైన్లు లీకేజి మరమ్మత్తులు, నూతన పైపు లైన్ల నిర్మాణానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్.డి.ఎఫ్) డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి అన్ని గ్రామ పంచాయితీలకు మున్సిపల్ లకు నిధులు కేయించిందని తెలిపారు. మంచినీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి పంచాయతి రాజ్, ఆర్ డబ్లుఎస్ ,మున్సిపల్ అధికారులు అందచేసిన నివేదికలు ఆధారంగానే నిధులు మంజూరు చేశామని అన్నారు. ఎక్కడైనా మంచినీటి సరఫరాలో ఇబ్బంది వస్తే తక్షణమే తన దృష్టికి తేవాలని తెలిపారు. వేసవిలో నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైనప్పుడు ప్రత్యాన్మయ ఏర్పాట్లుతో నీటి సరఫరాకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. మంచినీటి వనరులు మాత్రమే కాకుండా ప్రైవేటు బోర్లు, బావుల ద్వారా గ్రామాలలో నీటిని అందించడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్రైవేటు బోర్లు, బావులు ఇతర నీటి వనరుల వివరాలు సేకరించి నివేదికలు అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర పరిస్థితులలో వాటి ద్వారా గప్రజలకు నీటిని సరఫరా చేయాలని అన్నారు.గ్రామాలలో ప్రజల అవసరాలకు ఎన్ని లీటర్ల నీరు అవసరం, గ్రామంలో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల సామర్థ్యం ఎంత, ఎన్ని గంటలు బోర్ల నుండి ట్యాంకులు నింపవచ్చు, అనే అంశాలపై ప్రతి గ్రామ పంచాయితీ కార్యదర్శికి సమగ్రమైన అవగాహన ఉండాలని తెలిపారు. గ్రామాలలో మరమ్మతులు జరుగుతున్న బోర్లు, చేతి పంపులను ఏప్రిల్ 04వ తేదీ వరకు పూర్తి చేసి నివేదికలు అందచేయాలని, ఎక్కడైనా మరమ్మత్తులు పూర్తికాకపోతే అందుకు కారణాలను ఎంపిడిఓ, ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బంది సంయుక్తంగా దృవీకరణతో నివేదికలు అందచేయాలని ఆదేశించారు. వేసవి కాలం ముగిసేంత వరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎక్కడా త్రాగునీటికి ఇబ్బంది రావొద్దని ఆయన పేర్కొన్నారు. పురోగతిలో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని, మరమ్మత్తులకు వినియోగించే సామగ్రి నాణ్యత ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.